చిన్నకథ:

చి క్కి తు

శ్రీ మధురాంతకం రాజారాం

ఆఫీసు పనిపై అనంతపురం వెళ్ళవలసి వచ్చింది. రికార్డురూము గాలించడం, ఏవో పాత లాగితాలను వెదికి తీసుకోవడం, అదంతా ఒకటి రెండు గంటల్లోనే ముగిసింది. ఆఫీసు పని పూర్తికాగానే నాకు జ్ఞప్తికి వచ్చినవాడు శంకరం. శంకరం మంగమ్మత్త కొడుకు. మంగమ్మత్త మా నాన్నగారి తోబుట్టువు గాదు: మేనమామ పెళ్ళాం కాదు. మంగమ్మత్తకు ఆడబిడ్డలు లేరు, కనుక పిల్లనిచ్చిన అత్త అనుకోడానికి అవకాశాలే లేవు. మేము కావూర ముంటున్న వీధిలోని ఆబాల గోపాలం ఆమెను మంగమ్మత్తగా వ్యవహరించడం సరిపోటే. ఆ మంగమ్మత్త కొక్కడే కొడుకు శంకరం.

శంకరాన్ని గురించి నాకు తెలిసిన విషయాలు చాల తక్కువ. అత డెందాక చదువుకున్నాడో నాకు తెలియదు. నెల కొకటికి అతడి సంపాదన ఎంత నాకు తెలియదు. ఎలక్ట్రిక్ డిపార్ట్‌మెంటులో ఉద్యోగం చేస్తున్నాడని మాత్రం తెలుసు కాని, ఆ పనిపిలో నిట్టూర్చుక్తి లాంటి దేదో చాలా తక్కువగా పున్నట్లు తోచేది. దుస్సిపోయినట్లున్న శరీరం, వ్రేలాడనేసుకున్న ముఖం, ఆలసిపోయిన లక్షణాలను ప్రకటించే కళ్ళు ఆ కాళ్ళూ చేతులు తోటుకూరకాండలు అతడు విడిస్తెంట నడిచిపోతుంటే అది నడక అనుకోడానికి వీలవ్వేదు. గాలి సముద్రంలో అదొకవిధమైన నావికరం ఈతలాగే కనిపించేది.

ఆ రోజు మేము కావూరం పెట్టిన మొదటి రోజున మాకు పరిచయం అయిన మొదటి వ్యక్తి మంగమ్మత్త "బాబూ! ఈ వూరికి కొత్తగా వచ్చారా మీరు? ఏ ఆఫీసులో వాయన వుద్యోగం? ముచ్చటగా రుద్దరేవా బిడ్డలు మీకు? బాగుంది నాయనా బాగుంది. ఎంతలేదన్నా మీ కావూరానికి రోజు కొక పడిపాలు కావలసివస్తుం దనుకుంటాను. మీరు తెరుక్కో నక్కరలేదు నాకు పరిలోపెట్టండి. మీ యింటికి పాలు పంపించే పూచీ నాది. పాలల్లో నీళ్ళు కలిపే వాడార్డా పని నా యింటా ఒడబ్బా లేదు అడిగి తెలుసుకోండి. వెల కొక్కసారి మీ దెగ్గుడిస్తే అప్పుడె తీసుకుంటాను డబ్బు? ఏం బాబూ, నడేవా? వాడేముంది, అంతా యింటావిడి యిష్టం అనవుగదా! అనవుతే? అమ్మాయైనా నీ మాట కెదురుచెప్పే బాబుత్తుగా తోచడం లేదు అదే నాయనా, అలా గుండారి మరి? అలా మొగు లిద్దరిదీ ఒకటే మాటైతే ఎంసారాలు మిట్టు కెక్కేది ...'

పైన పేర్కొన్న విధంగా మా యిష్టాలుష్టాలతో ప్రమేయం లేకుండా మా కుటుంబ జీవితంలో నిరఘాటంగా చొచ్చుకుని వచ్చేసింది మంగమ్మత్త.

ఆవిడ యిచ్చే పాలల్లో నీళ్ళున్నాయో లేవో అతా తీయడానికి మేము ప్రయత్నించలేదు. ఈ నెల కింత డబ్బయింది అని ఆవిడ చెబితే, ఆ విషయంపైన పునరాలోచనచేయడానికి పూనుకోలేదు. ఆ యా కారణాలవల్ల మంగమ్మత్తతో మా కేర్పడిన సాన్నిహిత్యం దినదినానా వృద్ధి చెందడంలో ఆశ్చర్యమూ లేదు, మంగమ్మత్త యించుమించుగా మా కుటుంబంలో ఒక అనధికార సభ్యురాలుగా పరిణమించిందని చెప్పినా చెప్పవచ్చు. కాని, ఆ వీధిలో మేము కావూరం పెట్టిన అయిదారు మాసాల వరకూ వాకు మంగమ్మతో ముఖపరిచయమేగాని మాటల పరిచయం లేదు.

మంగమ్మత్త ఆరువందల రూపాయలు పెట్టి ఒక నెల్లూరావును కొన్న రోజులవి! ఆ అత్త కొమ్ముల విన్యాసాన్ని గురించి, పొదుగు ఒయ్యారాన్నిగురించి, గంగడోలు హుందాతనాన్ని గురించి మా వీధిలో నుమ్మరంగా ప్రచారం కొనసాగింది. స్వయంగా ఎనిగిట్టుకుని వెళ్ళి ఆ నెల్లూరావును చూచిరాకపోయిన వారిని మంగమ్మత్త తన ఆత్మీయుల జాబితా నుంచి, తొలగించే ప్రమాదం కూడా ఏర్పడింది. ఒకరోజు సాయంకాలం ఆఫీసునుంచి తిరిగొస్తూ వీధిగుమ్మంలో నిలబడి పలకరించాను. "బాబూ, వచ్చారా? ఒరే శంకరం, కూరం బాబుగా రొచ్చారా? తీసుకెళ్ళి గడిలో కూర్చోబెట్టు. కూచో నాయనా, అవు మేత కెళ్ళిం దింకా రాలేదు వస్తుందిగానీ గడిలో కూచో, నిమిషంలో కాఫీ పెట్టి తీసుకొస్తాను.

గది గుమ్మంలోనుంచి శంకరం ముఖం వెలుపలికి కనుపించింది. "నమస్కారమండీ! లోపలికి రండి! అన్నాడు. గదిలో ప్రవేశించాను. ఆ గదిలో ఆటగు పెట్టిన క్షణంలో నా శరీర మొందుకో గగుర్పాటుకు లోనైనట్లు తోచింది. ఇంపీతంగానివాన వీదోముక్కుపుటాలను తాకి చెప్పేస్తోంది. పెద్ద అనుపత్రిలో ఇన్ పేషంట్ల వార్డులో అడుగు పెట్టినప్పుడు గానీ, నా కిలాంటి అనుభూతి కలిగేది కాదు. ఆ గది కొక కిటికీ లేకపోతేదు గానీ, మంచిగాలి లోపలికి వచ్చే అవకాశం లేకుండా కిటికీ తలుపులు బిగించబడి వున్నాయి. గదిలోనుండు ఒక వవారు మంచం వుంది సర్వకాల సర్వావస్థల్లోనూ పాంచభౌతికత శరీరాన్ని ఖానిపైన పడవేసి పుండడానికి వీలుగా ఆ మంచం పైన వో పరుపు పరచబడి వుంది. మంచాని కిపక్కల ఒక టేబిలు, దానిపైన మందుసీసాలు, తేప్యాల డబ్బాలు, పాత్రల ప్యాకెట్లు, ఇంజక్షను మందులు ఒక క్షణంపాటు ఆ గదిలో నిలబడితే చాలు, లోగాల కక్కుడు రాజపోషణ జరుగుతోందన్న విషయం లుట్టే అవగతమై పోతుంది.

తారు లాంటి చిక్కటి ద్రవాన్ని మంచి నీటితో కలుపుకుని త్రాగడానికి ఉద్యుక్తుడవుతున్న సుకుమారాత్మలో వే నక్కడికి వెళ్ళి పట్టుకున్నాను. నేను గదిలోకి వెళ్ళేసరికి శంకరం బలటడును గుట గుట త్రాగేస్తున్నాడు.

"ఏదో అవుషధం పుచ్చుకుంటున్నా రళ్లే వుంది అన్నాను.

"అవుషధం కాదండీ, టానిక్కు అన్నాడు శంకరం.

"బాబూ శేఖరం! అవి రాణిపేట డాక్టరు కిచ్చు చెప్పిన మందులు. వేలూరు అమెరికన్ డాక్టరుగా పిచ్చినవి అలమరాలో వున్నాయి. తెలిసి చూసించకా శంకరం. అలాగే మొన్న తపాలా బంగ్లాలో తెచ్చిపుచ్చుకోలుసిపాట్లాలు గూడా చూపించు అడేదో పార్శబుమ్మ మటయ్యా శేఖరం! నల్లగా బొగ్గుపొడిగా వుంటుంది బంగారాన్ని పుటం పెడితే అలా తయారవుతుందట. పాట్లంలో వుండేదల్లా గోరంత నుంచు. దాని వెల రెండు రూపాయలు ...

మంత్రులు, సామంతులు, దండనాయకులు మొదలైన వాళ్ళు యింటికి వచ్చిన అతిథులకు తమ విడువారాల సొమ్ములు చూపెట్టుకునే బరువు హెచ్చాకు ఇంకొక ఊరు మాసాలు గడచిన తరువాత నేను మనవూరొస్తే నువ్వు నన్ను గుర్తుపట్టలేక పోవచ్చు. అంతా పంపాపతిరావుగారి దయ ...

ఆఫీసు పనిపైన అనంతపురం వెళ్ళవలసి వచ్చింది చెప్పానుగదా, అందుకొక రెండు మూడు రోజులు ముందుగా అందింది ఈ ఉత్తరం.

"బాబ్బాబూ! నువ్వు తప్పకుండా మా శంకరాన్ని చూచిరావాలి. జాబులో వాడు వ్రాసిందంతా అయోమయంగా వుంది నేను దిగులు పడకుండా వుండటానికని అలా వ్రాశాడేమో! నువ్వు చూసివచ్చి మంచి కబురు కాత్తా చెవిలో పడవేస్తే నేను చచ్చి నీ కడుపున కూతురుగా పుడతాను" అంది మంగమ్మత్త.

మంగమ్మత్తలాంటి ప్రయోజకురాలు కూతురుగా పుట్టడం సామాన్యమా?

ఆఫీసు పని పూర్తికాగానే శంకరం కోసం బయల్దేరాను. అతడు ఆఫీసులోనే కనిపించాడు కలుసుకున్న అందుకు నిమిషాలాగి అతడి ఉత్తరంలో అతిశయోక్తి లేదన్న నిర్ణయానికి రాగలిగాను. అతడిప్పుడు గిలగిల మాట్లాడేస్తున్నాడు. తల పైకెత్తి చాతి ముందుకు విరిచి నిస్కుంపంగా నిలువ గలుగుతున్నాడు చకచకా నడుస్తున్నాడు కొండ వాలున పెలయేరులా జల్లున వస్తున్నాడు.

"ఈ యింద్రజాలం ఎలా సాధింపబడిందో చెప్పవా శంకరం" అన్నాను

"మరేంలేదు. పంపాపతిరావుగారి ప్రిస్క్రిప్షన్ అలాంటిది అన్నాడు శంకరం అంటూ జేబులో నుంచి ఒ చిన్న కాగితంపైకి తీశాడు

డాక్టరు పంపాపతిరావుగారి దయార్రాలే వాకు బాగా అర్థమైనది.

"నీకు జబ్బేమీలేదు. ఆకలైనప్పుడు అన్నం తినాలి లెప్యాలు తినగూడదు. దాహం వేసినప్పుడు దండిగా నీళ్ళు త్రాగాలి టానిక్కు త్రాగగూడదు బడలికగా వున్నప్పుడు విశ్రాంతి తీసుకోవాలి. ఇంకొక్కసారి తీసుకోగూడదు ఆరోగ్యంగా వుండడం శరీరానికి సహజగుణం రోగం కృత్రిమలక్షణం మందులతో రోగాన్ని ఆరాధించవద్దు. మీకు జబ్బులేదన్న నిర్ణయంతో ఆరోగ్యాన్ని ఉపాసించు"

అస్థిభంగమునకు శరభోజీ వైద్యం

తంజావూరు సరస్వతీ మహాలు గ్రంథాలయమునుండి వెలువడిన దేశీయ తమిళ వైద్య గ్రంథములలో నొకటగు "శరభేంద్ర వైద్య ముర్కైజల్ [వ్రణం, కరస్సాన్ రోగ చికిత్సైయ అను గ్రంథమునందు వివిధమైన ఎముక అతుకుటకొక సులభ యోగము చెప్పబడియున్నది ఎరి శోధనార్హమగు నీయోగమును వైద్య మిత్రుల కందివ్వనెంచి దీని యాంధ్రానువాద మిట నివ్వబడుచున్నది.

శీకరేణి చెట్టు ఎండు బెరడును గ్రహించి దానిని నువ్వులనూనెతో నూరి దానిని విరిగిన ఎముకలను చక్కగ సమర్చి దానిమీద పెట్టి కట్టు గిట్టినచో అస్థి సంధాన మేర్పడును

[శీకరేణి చెట్టుకు ఎల్లరెంగ చెట్టని కొన్ని నిఘంటువులలోను, చింగురు చెట్టని కొన్ని నిఘంటువులలోను మారు పేరు తెలు బడి నది ఇది తమిళమున "ఉవిలైవరగమ్" అనియు, వృక్షశాస్త్రమునందు "Albizzia amara boiv" అనియు వ్యవహరింపబడు చున్నది]

—రాజరాజేశ్వరశర్మ

బంగాళాదుంపలకు, కాలిఫ్లవర్లకు పై పడుండి నన్నిని పొర ఇనుపరేకు మధ్యలో గిసివేస్తే సులభంగా తొలగిపోతుంది ఇందు కోసం ఇంట్లో ఒక కత్తి ఇనుపరేకులు కత్తి అట్టిపెట్టుకోవడం మంచిది.

బందరు 'జండా వీరుడు' శ్రీ తోటనరసయ్యనాయుడు

భారత రాజకీయ చరిత్రలో బందరు పట్టణము సమున్నత స్థానమును గడించుకున్నది ఆఖిలభారత ప్రశస్తి నార్జించుకున్న జాతీయ నాయకుడు డా. పట్టాభి సీతారామయ్య, జాతీయనాటక నిర్మాత శ్రీ పింగళి వెంకయ్య, జెండా వీరుడు శ్రీ తోట నరసయ్యనాయుడు, పాదయాత్ర కాంగ్రెస్ ప్రచార కార్యకర్త శ్రీ చెరుకువాడ నరసింహం పంతులు భళు మెలుగని జాలీయ పత్రికా సంపాదకుడు శ్రీ ఏలుమూరి కృష్ణారావుగారు వంటివిగ్గంతులు బందరు పౌరులే.

ఆయుదేళ్ళక్రిందట నిర్యాణమొందిన నిండు ఎరుడు శ్రీ తోట నరసయ్యనాయుడు పుణ్యస్మృతి ఆంధ్రప్రజ మరపు మడతలలో పడి నలిగి పోతోంది ఆయన పేరు తలచినవారులేరు. ఆయన నిర్యాణంతో ఆంధ్రదేశం ఒక సుప్రసిద్ధ దేశభక్తునిస్వార్థమెరుగనిత్యాగమూర్తిని, స్వాతంత్ర్య సమర యోధుని రాజకీయ ప్రచారకుని కోల్పోయింది, జనితమంతా దేశసేవకు, స్వాతంత్ర్య సముపార్జనకు అంకితమొనర్చి, ఆంధ్రదేశంలో రాజకీయ చైతన్యం ప్రబలడానికి అనేక సత్యాగ్రహాద్యనవాలలో పాల్గొని తాను నడిపించిన ఉద్యమాలిచ్చిన ఫలితాలను అనుభవించకుండా కన్నుమూసిన కర్మయోగి శ్రీ తోట నరసయ్యనాయుడు.

ఆయనకు వయస్సు పండక పోయినా ఆరోగ్యం శిథిలమై పోయింది. జనసత్వాలు క్షీణించిపోయాయి. ఆర్థికస్థితిగతులు అనుకూలించలేదు. వారు హృద్రోగంతో బాధపడుతూ తన 65 వ ఏట వృత్యువుకు స్వాగతవి-చ్చారు.

కృష్ణా జిల్లా దివితాలూకా పాగోలు గ్రామంలో తోట లక్ష్మమ్మయ్య, లక్ష్మమ్మ అనే పుణ్య దంపతులకు నరసయ్య, భాస్కరరావు అనే కుమారులు జన్మించారు

శ్రీ తోట నరసయ్యకు విద్యాభ్యాసంలేదు అక్షరంముక్క రాదు బాల్యమంతా ఆటపాటలతో గడిపి వ్యవసాయపు పనులు చేసుకుంటూ జీవించేవారు చిన్నతనం నుంచి కసీలు, పోట్లాడడం వీరత మక్కువ ఎక్కువై పుల్ల యోధు డైనాడు. కారు నడపడం నేర్చుకున్నాడు.

పల్లూరు రాజావారు తోట నరసయ్య కుస్తీలను చూచి అందుకుని 1924 లో ఆయనను బందరు తీసుకువచ్చి అప్పుడ్డ కారు డ్రైవరుగా పెట్టుకున్నారు డ్రైవరుగా పెట్టుకున్నారే గాని అతనిచేత డ్రైవింగ్ చేయించేవారు కాదు ఆయనకు కూడా కుస్తీలనూరాదు వీరధీర పుండటం చేత నరసయ్య చేత కుస్తీలు పట్టించి తరిగేదిగ ఇప్పించారు పుల్లయోధుడుగా శ్రీ నరసయ్య పేరు పొందారు ఏలూరు, తాడేపల్లిగూడెం, గుంటూరు, రాజమండ్రి, నియోగిరకమ్మొగిన పట్టణాలలో అనేకమంది పుల్లయోధులను జయించి తిరిగి బందరు వచ్చారు.

అప్పుడు కొంతమంది కుర్రవాళ్ళు చేరి వచ్చారు రాజావారి తూగుజాంస్థానం ప్రాంతే తాలింఖానాలను నెలకొల్పి వ్యాయామ శిక్షణ ఇచ్చారు

రాజకీయాలలో ప్రవేశం

స్వాతంత్ర్య ఉద్యమం ఉధృతంగా సాగిస్తున్న రోజులవి గాంధిజీ పిలుపు నందుకొని శ్రీ తోట నరసయ్య ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. చిన్నాపురంనుంచి బందరుకి ఉప్పు తీసుకువచ్చారు ఆయన గుప్పిటలోని ఉప్పును తీయడానికి 16 మంది పోలీసు కానిస్టేబుల్సే తన్నుకున్నారు కాని శ్రీ నరసయ్య పిడికిలి విప్పలేకపోయారు

ఆ రోజులో విద్యార్థికి కటకట ఏర్పడినది పేద ప్రజలకు బియ్యం సంబళంగా లభ్యం కావడంలేదు అప్పుడు శ్రీ నరసయ్య కలెక్టర్‌తో మాట్లాడి నౌక దుకాణాలు ఏర్పాటుచేసి తాను దగ్గరవుండి పేదలకు బియ్యం తక్కువ వెలకు ఇప్పించారు

విజయవాడలో బియ్యం దొరకక పేదలు బాధపడుతున్నారని తెలిసి ఏ నిండు వాడ వెళ్ళి అక్కడ కొన్ని దుకాణాలు దోచి ఆ బియ్యం పేదలకు పంచిపెట్టారు అప్పుడు బ్రిటిష్ దొరలు నరసయ్యను తుపాకీతో కాల్చి చంపాలని అక్కడకు వచ్చారు. ఈ విషయం తెలిసి ఎవరో మహనీయుడు శ్రీ నరసయ్యను ఆ రోజుకు దాగవేశాడు. పరుసటిరోజున తాను స్వయంగా కలెక్టరీ దగ్గర కెళ్లి తానుచేసిన నేరం స్వయంగా ఒప్పుకున్నారు. శ్రీ నరసయ్యను పోలీసులు పట్టుకొని కేసుపెట్టారు. దుకాణాలను దోచి పేదలకు బియ్యం పంచిపెట్టిన నేరానికి శ్రీ నరసయ్యకు తొమ్మిది మాసాల కఠినశిక్ష విధించారు. ఆయన ఆ తొమ్మిది మాసాలు రాజమండ్రి జైలులో పుండేవచ్చారు.

కోనేరుపై కాంగ్రెస్ జండా

జైలునుంచి వచ్చిన తరువాత జాతీయ భావాలు మరింత ఎక్కువై నిల్చి దట్టలను ఎడిజరులో తగులపెట్టి ఇద్దరువస్త్రాలను ధరించి బందరు కోనేరు సెంటర్‌పై వున్న స్థంభం ఎక్కి కాంగ్రెస్ జండాను ఎగిరవేయాలని ప్రయత్నించారు తరువాత కొందరు కోనేరు సెంటర్‌పై వున్న స్థంభం ఎక్కి కాంగ్రెస్ జండాను ఎగిరవేశారు. వారు అలా వెళ్ళగానే జేబులో నుంచి పురోక్ తీసి తీసి పెట్టుకొని "బ్రిటిషువారు భారతదేశం విడిచిపెట్టి వెళ్ళాలి అని నినాదం చేస్తుండగా పోలీసులు తిరిగివచ్చి నరసయ్యను లాటీలతో కొట్టి బట్టలు చింపి చెయ్యి విరగదీశారు ఆయన నేలకు ఒరిగి అశరీక్షణంలో వుండగా పోలీసులు అక్కడినుంచి వెళ్ళిపోయారు అక్కడున్న కాంగ్రెస్ అభిమానులుకొందరు నరసయ్యగారిని తమ ఇంటికి చేతులపై తీసుకు వెళ్ళి వారం రోజులలో ఎనిమిగా చేసి రహస్యంగా బందరు పంపించారు

ఆయన పామర్రు నుండి బందరు రాగానే ఇల్లుగిలవారు నరసయ్యచే బలవంతంగా తమ యిల్లు భాళీచేయించారు భార్య పిల్లలతో నరసయ్య అనేక ఇళ్ళు తిరిగారు వాని ఎవరూ వారికి ఇల్లు లద్దెకు ఇవ్వలేదు ఇవ్వలేదు తలుపులు తీసి సమాధానం కూడా ఇవ్వలేదు చివరకు శ్రీ నరసయ్యగారింటిలో తాండాడుకున్నారు పోలీసులు వచ్చి వారింటికూడా భాళీ చేయించారు కొన్నాళ్ళు చెట్టుక్రింద కాపురం వున్నారు వాని పోలీసులు అ చెట్టునీడకూడా దూరం చేయాలని ఆ చెట్టును కొట్టివేశారు.

గాంధీజీ ఆశీర్వాదం

అఖిలభారత కాంగ్రెస్ మహాసభలు, స్వాతంత్ర్య ఉద్యమాలు ఢిల్లీలో జరుగుతున్నాయి. ఆ మహాసభకు బందరునుంచి డా. పట్టాభి సీతారామయ్య కావడానికి ఒకులు దేశరు వారితోపాటు శ్రీ నరసయ్య కూడా బయలుదేరి వెళ్ళి మహాసభలో పాల్గొన్నారు డా. పట్టాభి శ్రీ తోట నరసయ్యను గాంధిజీ దగ్గరకు తీసుకు వెళ్ళి శ్రీ నరసయ్య చేసిన త్యాగాలను గాంధిజీతో వివరించి చెప్పారు శ్రీ నరసయ్య గాంధిజీ పాదాలపై బడి నమస్కరించారు ఆయన విషయాలను విన్నగాంధిజీ శ్రీ నరసయ్యను దీవుతట్టి ఆశీర్వదించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ అప్పటికే శ్రీ నరసయ్య త్యాగాలు విని తరంతట తానే పరిచయం చేసుకుని చాలాసేపు సంభాషించారు, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ శ్రీ నరసయ్యను అభినందించి, ఆంధ్రప్రాంతంలో తాలింఖానాలు ఏర్పాటుచేసి యువకులకు శిక్షణ యిచ్చి వారిని ప్రయోజకులుగా తయారు చేయమని ఆదేశించారు. శ్రీ నరసయ్య బందరువచ్చి తాలింఖానాలు పెట్టి వందలాది యువకులకు వ్యాయామ శిక్షణ యిచ్చారు వారికి కాంగ్రెస్ అభయాలు బోధించారు.

కార్మికోద్యమం

బ్రిటీషు పాలనలో కార్మికులు తమ హక్కులను పోగొట్టుకొన్నారు శ్రీ తోట నరసయ్య కార్మిక హక్కులను తిలిగి సంపాదించుకోనుటకు ఉమ్మడి పద్రాసు రాష్ట్ర నోటారు వర్కర్సు యూనియన్‌కు మాజీ కేరళ గవర్నరు ప్రస్తుత రాష్ట్రపతి శ్రీ వి. గిరి అధ్యక్షులుగా, శ్రీ తోట నరసయ్య ఉపాధ్యక్షులుగా వ్యవహరించి కార్మికుల సమస్యలను పరిష్కరించారు

కృష్ణా జిల్లాలో అనేక కార్మిక సంఘాలను మొట్ట మొదటగా ఏర్పాటుచేసి కార్మికోద్యమ నిర్మాత యీయనే

శ్రీ నరసయ్య దంపతులు ఆచార్య రంగాను ఒందరు తీసుకువచ్చి వారి నివాస గృహంలో వారికి పీఠపూజ చేసి తిలకం దిద్దారు కత్తిని బహూకరించారు.

హరిజనోద్ధరణ

శ్రీ తోట నరసయ్య, వారి భార్య మాధవమ్మ, సోదరులు భాస్కరరావు, కువారుడు కృష్ణ బిపిన్‌చంద్రపాల్ కంటె వారిజనోద్ధరణకు గ్రామసీమలు కాలిడకలో పర్యటించి వారిని హిందూ మతం, హిందూ సంస్కృతిని విడనాడవద్దని, పారిశుద్ధ్యం అలవరచుకోవాలని హితవులు చెప్పే స్త్రీల సంఘం తిలకం దిద్ది ప్రచారం చేశారు ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, మద్రాసు రాష్ట్రంలోని కొన్ని గ్రామాలు పాదయాత్రలో హరిజనోద్ధరణ ప్రచారం చేశారు

స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత అయనకు కాంగ్రెస్ అంసమిచ్చిన ఎన్నికలలోనుంచి ఎక్కువ ఎక్కువగా తిరగడం మొదలు పెట్టారు, రాజకీయ బాధితునిగా ఎది ఎకరా పొలం ఇస్తామంటే లక్ష్యపెట్టక నిరాకరించారు జస్టిస్ రూట్ యిస్తామంటే కూడా నిరాకరించారు ఈ స్వార్థంకోసం చేసుకోవాలి

(మిగతా 8 వ పేజీలో)

పుస్తకపరిచయం

వాస్తుశాస్త్ర వివేకము

రసయుత ఎధురు కృష్ణమూర్తిశాస్త్రి వ్రాసిన స్థానం జ్యోతిష విజ్ఞాన కేంద్రము రాజమహేంద్రవరము ద్వితీయ భాగము. 240 పేజీలు. వెల రు. 5— లు.

ఇది వాస్తు శాస్త్రమునకు సంబంధించిన గ్రంథము వాస్తు శాస్త్రం, అంటే ఏమిటో, ఎందుకు ఉపకరిస్తుందో, మనుదు కొలత పరిశీలన అవసరం ఇది మొదట, బ్రహ్మదేవుని వలన చెప్పబడిన దండరుల తరువాత ఋషుల విశేష మహిమలచేత అనేక గ్రంథములుసంస్కృత భాషలో రచింపబడినవి

వాస్తు పురుషుని దేహమందు, దేవతలు, విసిపించుటచేత, భూలోకవాసు లందరకు వాస్తు పురుష పూజ విధింపబడినది.

బ్రహ్మ, వాస్తు పురుషుని దేహతయునిగ జేసెను అందువలన వాస్తు పురుషుని, కర, చరణాద్యవయవములందు, దేవతల గలరని, భూమియందు వాస్తు పురుషు డుండుటచేత, గృహాది నిర్మాణముల నిమిత్తము స్వీకరింపబడు భూమిని వాస్తు పురుషాకృతిగ గ్రహించి, అట్టి భూమియందు వాస్తు పురుషాంగ విభాగములను, చేయవలయునని గోచరించుచున్నది. భూతలమంతయు వ్యాపించియున్న వాస్తు పురుషుని ఎరిమిత భూమియం దెల్లు, విభాగములుచేయుట సంభవించునని శంకించవచ్చు వాస్తు విద్య చతుర్థాధ్యాయము 47 శ్లోకాల వ్యాప్తిలో ఈ శంకకు స్పష్టమైన సమాధాన మివ్వబడినది. వాస్తు పురుష శరీరమునే భూతలమంతయు అవరింపబడి యున్నది అట్టి శరీరస్థితి, గృహ, భవ, నారామ, ప్రాకారాదులయందు ఏరువేరగ, ఘటకాశమావరిలేనుండును. అనగా, నిర్మాణ నిమిత్తము స్వీకరింపబడిన స్థల మెంతగలదో, అంత మాత్రమునే, వాస్తుపురుష శరీరమును గ్రహించవలెను ఈ వాస్తుపురుష స్థితి, చతుర్ద్రవ్యముగా నుండునని కూడా చెప్పబడినది.

తరువాత శ్రీ కృష్ణమూర్తిశాస్త్రి గ్రంథమును ఆరు ప్రకరణములుగా విభజించి వాస్తు శాస్త్ర వివేకము అను పేరుతో, ద్వితీయ భాగముగా, శాస్త్రమునకు సంబంధించిన విషయాలను మంచి కట్టుదిట్టంగా వ్రాస్తూ ఎద్దతిలో వివరించారు మన ప్రాచీన ఋషులు, వ్రాసిన మూలగ్రంథాలలోని విషయాలను అందరకు అర్థమయ్యే రీతిని ఇలా వివరించారు మన ప్రాచీన ఋషులయొక్క, భిన్నమతములను అనేక సూత్రములలో శ్లోకములలో సహి, సంక్షుంచారు మయ, మతము, శిల్పరత్నము, అపరాజిత, పృచ్ఛ, రాజవల్లభమండనము, భిక్షోత్పల, వరాహమిహిరుడు, బృహత్సంహిత వాస్తువిద్య, వాయుపురాణము వాస్తోపరము, వాస్తుమండనము, శ్రీ అంబాశంకర్ మాన్‌కడ్ మొదలగు, ఉత్తమగ్రంథము అందు జెప్పబడిన అనేక విశేషములు పలు సహితమునగా సేకరింపబడి అనేకచిత్ర పటములతో సహా ఆరు ప్రకరణములుగా, ఈ గ్రంథమునందు వివరింపబడినవి

ప్రథమ ప్రకరణమందు, వాస్తుసిద్ధ విన్యాసము, అనగా [సైటు ప్లాన్స్] 32 విధములుగా ప్రదేశాధ్యాయచే నిర్ణయింప బడినట్లుగా స్పష్టపరచబడినది. అందు, వాస్తు పురుష, ఇరుసము, దేవతాస్థాన నిర్ణయము వాస్తు ఎరుపొంగు, దేవతాస్థానము, వాస్తు, పురుష స్వరూపము, దేవతాస్థానములు, వాస్తు త్రయ విభాగము, వాస్తు క్షేత్రములలోగల రహస్య విచారణము, భవిష్యత్, పురాణాదులలో గల విశేషములు తెలుపబడినవి దేవతాస్థానము అందు, ద్వారాది నివేశవాదుల ఫలము, కర్మఫలితాలు, సూక్ష్మముగా పేర్కొనబడినవి

ద్వితీయ ప్రకరణమునందు శరీరగత సమస్యాది నిర్ణయము, వాస్యాది, సిరాది నిర్ణయము, అగ్నిపురాణ వచనము, ఏరాసూత్ర వివరణము, వాస్తు పురుషాంగ, వేధలు మరియు ఇతర దోషములు, గృహ నివేశవార్థ స్థాన నిర్ణయాలు, చిత్రములతో సహా పొందు పరచిన తృతీయ ప్రకరణమునందు గ్రామాది లక్షణాలు, విశ్వకర్మ వాస్తులో చెప్పినది నిందిత, గ్రామ స్వరూపాలు, గ్రామ, నగరాది వాసవిధి, దండకాది గ్రామ, స్వరూపాలు, దేవతా నివాస, స్థలనిర్ణయాలు, పెద్దలు, గా ఇచ్చియుండిరి

చతుర్థ ప్రకరణమునందు, శాలాభేదములు చాలా విపులముగా, అనేక చిత్రములతో యుండిరి అందు ప్రకరణమునందు నివేశ్యాదుల లక్షణములు, ఫలాలు, త్రిశాల నిరూపణము, హిరణ్యనాభ, చిత్రములు, లాంచనబడినవి

పంచమ ప్రకరణమందు, శాలా, విధానాలు, ఛిన్న శాలా స్వరూపాలు, పరిమితి, నిర్ణయాలు, గృహమధ్య, వేధదోషాలు, పరిహారాలు, స్థంభ, నిషేధాలు, స్థంభ పంక్తి నియమాదులను, శాలా, గృహ ప్రమాణాలు, ఎగ్జిరాలతో, చాలాపలుసుగా ప్రమాణాల లోపలోవివరించిరి.

ఈ గ్రంథము వాస్తు శాస్త్ర, విద్యా పరులకును, విద్యార్థులకు కూడ నుపయుక్తము ఉత్తమ శాస్త్ర విద్య నేర్చుటకై వెలువడిన ఉత్తమ శాస్త్ర గ్రంథమగుట వలన, అందరూ కొని, చదివి, తమ తమ పుస్తక భాండాగారములలో సంచుకొనవలయునున్నది (గ్రంథకర్త యొక్క కృషిని, ప్రజానీకం, ప్రోత్సహింతురు గాక ఆశించుచున్నాము గ్రంథము చూడ ముచ్చటగా నున్నది ముద్రణ సంతృప్తికరం.

—యల్లంరాజు గోపాలకృష్ణమూర్తి

శకుంతలపాత్ర చిత్రణ

(5 వ పేజీ తరువాయి)

వైపుణ్యాన్ని భావ విశిష్టతను చూపాడో యీశ్లోకం తెలియజేస్తుంది.

ఇక శకుంతలకు బుద్ధులు చెప్పుట వాల గవ శ్లోకం

"బుభ్రూష్వ గురూన్ కురుప్రియ
సఖీన్యత్మ ఇవేత్యసౌ
భర్తుర్విప్రకృతాపి రోషణ తయా
మాస్మ ప్రతీపం గమ
భూయిష్ఠం భవ దక్షిణా పరిజనే
భాగ్యేష్వ నుత్సేకినీ
యాన్త్యేవం గృహిణీ పదం యువతయో
వామా కులస్యాధయ
స్తద్వంకు సేవయోన్యవలుల కిష్టసఖిత్వ
ముండు. ఏతి పరదారించినా రోషించెంది ఎడ్డి
రీంచు పరిజనులయెడ దాక్షిణ్యం చూపింప
భాగ్యమువల్ల గర్వంచెందకు
తిను శాపం యువ్వగల సమర్థుడైనా శకుంతలను విషయంగా, శాంతముగా వుండమని ప్రబోధించాడు. శాపం యువ్వగల్గిన స్త్రీ స్థితులు రాజాదనే భావం
కణ్వుని మాటలలో
ఆనాడెకాదు. ఏనాటికీ
నాటలు శిరోధార్యములు ఆచరు
నానాటికీ సాహిత్యమందు
సమ్మగ్గిత్యు యానాటి పరిస్థితులు
నంటి మిరోకపుల గ్రంథముల లో
ఎంతైనా వున్నది. వానిని ప్రజల యెద
తేరాలి
అందరి విషయాలు వారి కర్తవ్యాలు
టుల్లు చెయ్యాలి పూర్వులిచ్చిన విజ్ఞాన
ధనాన్ని ప్రజానీకమంతా పాలు పంచుకున్న
టట్లు చేసే బాధ్యత విద్యాధికులపైన
రవయుతంపైనా ఎంతైనా వున్నది
మనిషికున్న బలవుత్వము, సంస్కృతి
నిజ్ఞానము మొదలైనవి ప్రతిస్కారమాత్ర
కొవాలి అని పలిని విజ్ఞాపిచయుత
పండితులైన నాయనుపాకపురచదువ పోర్కొంటా
నాటలు
అందుకే అన్నాడు కాళిదాసు:
"ఆరాధనాయ ధ్రియతాం జనస్య
మన్యే ప్రయోగ విజ్ఞానం
బలవదపి శిక్షితానా మాత్మన్య ప్రత్యయం
హేతవే అని



విటమిన్ నిండిన అమూల్ మిల్క్ ఫుడ